# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 243 | వరంగల్ | గురువారం, 25 జూన్ 2026 | పేజీలు : 02




గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే పల్లా 2

# గుడిసెలులేని గ్రామంగా తీర్చిదిద్దాలి

- గ్రామాలో గుడిసెలలో ఉంటున్న వారి జాబితాను సిద్ధం చేయాలి
- మొదటి విడత మంజూరు అయిన ఇండ్లను వేంటేనే పూర్తి చేయాలి
- ఎంపికలో ఏ ఒక్క నిజమైన అర్హులు మిస్ కావొద్దు
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా







**పాలకుర్తి వాణి, లింగాలఘనపూర్** : జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, హౌసింగ్ MD గౌతమ్, మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని క్షుణ్ణంగా సమీక్షిస్తూ, మొదటి విడతలో మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రెండో విడతలో నేపథ్యంలో అర్హుల ఎంపికలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. నెల్లుట్ల జరిగిన సమావేశంలో గ్రామం సర్పంచ్ నర్సింగ రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి అర్హులైన కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని వెల్లడించారు. గ్రామం పరిధిలోని ప్రస్తుతం గుడిసెల్లో, కవర్లు కప్పిన పెంకుటిళ్ళల్లో, రేకుల షెడ్లలో నివసిస్తున్న వారితో పాటు అద్దె ఇళ్లలో జీవనం సాగిస్తున్న పేద కుటుంబాలకు ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. ఎంపిక ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిజమైన అర్హులను గుర్తించాలన్నారు. మొదటి విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జనగామ, గృహ నిర్మాణ శాఖ PD మాతృ నాయక్ ,DEE చెంద్రశేఖర్ ఏఈ కార్తీక్ ,తహసీల్దారు అందాలు ,RI, GPO,గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ రాజ్,ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్,వార్డ్ మెంబర్స్ గొరిగే సందీప్, వేల్పుల శోభారాణి, బొజ్జం సునీత ప్రభాకర్, నల్ల అజయ్, నల్ల విల్సన్, తాంధ్ర భరత్,అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



# మంత్రి పొన్నం తో కాంగ్రెస్ నాయకులు



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్ జూబ్లీ కాన్వేన్షన్ లో ప్రతిష్టత్మకంగా ఏర్పాటు చేసిన " వెట "కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మండల నాయకులను ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి ఝాన్సీ రెడ్డిలు పరిచయం చేయించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ నాయక్, ఏఎంసీ డైరెక్టర్ నాగరాజు, సొసైటీ డైరెక్టర్ ఉప్పలయ్య గౌడ్, బీసీ సెల్ నాయకులు శివకుమార్, పాలకుర్తి, కొడకండ్ల కాంగ్రెస్ నాయకులు కారు పోతుల శ్రీనివాస్ గౌడ్, పులి గణేష్ గౌడ్, గడ్డం యాక సోమయ్య, ఎండి. మదార్,మేడారం సుధాకర్, లక్ష్మయ్య పల్లి వార్డు మెంబర్ ప్రభుదాస్ వివిధ గ్రామాల సర్పంచ్లు ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్లు మహిళా అధ్యక్షురాలు నాయకులు ఉన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**పాలకుర్తి వాణి, బచ్చన్నపేట :** బచ్చన్నపేట మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఉపాధి హామీ పథకం నిధుల నుంచి రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి, భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సర్వాంగీణ అభివృద్ధే తమ లక్ష్యమని తెలిపారు. ప్రతి గ్రామానికి బీటీ, సీసీ రోడ్ల సౌకర్యం కల్పించి మౌలిక వసతులను మెరుగుపరచడమే తమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఉపాధి హామీ నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** మడికొండలోని శ్రీ సత్యసాయి కన్వెన్షన్ హాల్‌లో బుధవారం జరిగిన డాక్టర్ కొమ్మల్ల నాగార్జున రెడ్డి (శరణ్య హాస్పిటల్) కుమార్తె సిరి చందన వివాహ వేడుకలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు పుష్పగుచ్ఛం అందజేసి ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

# కుమార్ గౌడ్ కుటుంబానికి రూ.10 లక్షలు చెల్లించాలి

- మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్



**పాలకుర్తి వాణి, కాజీపేట :** హన్మకొండ జిల్లా వర్ధన్నపేట నియోజక వర్గం ఖాజీపేట మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గడ్డం కుమార్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షలు ఆర్థిక సహాయం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవషాత్తు కింద పడి చని పోవడం జరిగింది.బుధవారం మృతుడు కుమార్ గౌడ్ పార్తీహ దేహాన్ని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ సందర్శించి పూలమాల నివా ళులు అర్పించారు.అనంతరం మృతుని భార్య లత ,కొడుకు సిద్దార్థ, కుటుంబ సభ్యులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గౌడ సంఘం అధ్యక్షులు గడ్డం వీరాంజనేయులు గౌడ్,బండి రాజు గౌడ్,గడ్డం శ్రీ ధర్ గౌడ్,గడ్డం రాజు గౌడ్,జనగాం రాజు గౌడ్,మోడెం భీమన్న గౌడ్, బండి రాజు గౌడ్,బండి చిన్న రాజు గౌడ్,గౌడ్,గడ్డం సుధాకర్ గౌడ్,మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్తున్న డిటిఎస్ కు సన్మానం

**పాలకుర్తి వాణి, జనగామ :** బదిలీపై వెళ్తున్న లచ్చు నాయక్ డిటిసి ఎస్ సూర్యాపేటకు తాసిల్దారుగా ప్రమోషన్ పై వెళ్తున్న సందర్భంగా అధికారులు, రేషన్ డీలర్ జిల్లా కమిటీ శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీఎస్ఓ, డిటిసిఎస్ లు శ్రీనివాస్ హాజరు కాగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డి టి సి ఎస్ రామారావు కు అభినందనలు తెలిపారు. వారి వెంట రేషన్ డీలర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి, దేవర్పుల మండల అధ్యక్షుడు మా శెట్టి నరేష్ ఉన్నారు. వారి సేవలు గుర్తు చేసుకుంటూ కొనియాడారు.

# బీజేపీ ఎస్టీ మోర్చా జనగామ జిల్లా అధ్యక్షుడిగా రవి



**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం లో ని పాలకుర్తి మండలం బమ్మెర పెద్ద తండా కు చెందిన లకావత్ రవి నాయక్ భారతీయ జనతా పార్టీలో చేరిన అనతి కాలంలో బూత్ అధ్యక్షునిగా, శక్తి కేంద్రం ఇంచార్జి గా, మండల ST మోర్చా అధ్యక్షునిగా పనిచేసి పార్టీ కార్యక్రమల లో క్రియశలకంగా పనిచేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ రవి నాయక్ సేవలను గుర్తుంచి జనగామ ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షునిగా నియమించారు. వారు మాట్లాడుతూ నాపై నమ్మకం తో జిల్లా అధ్యక్షునిగా నియమించిన ST మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మేనవత్ రవి నాయక్, జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్, రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి ,ఉడుగుల రమేష్, ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి, కార్యదర్శి దుంపల సంపత్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం పనిచేస్తూ బంజారాల వెనుకబాటును, స్థితిగతులపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పిస్తూ రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకుపోయి అభివృద్ధి పథంలో నడిపిస్తూ నరేంద్ర మోడీ నాయకత్వంలో బంజారాల సంక్షేమ పథకాల కోసం కృషి చేస్తానని అన్నారు.

# క్లాస్మేట్ కుటుంబానికి అండగా తోటి క్లాస్మేట్స్



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలోని కుటుంబ పోషణలో ఆర్థికంగా బాగా నష్టపోయి కుటుంబాన్ని నెట్టుకు రాలేక క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకుని కుటుంబాన్ని మరింత అంధకారంలోకి నెట్టడంతో ఆ పరిస్థితిని గమనించిన తన తోటి క్లాస్మేట్స్ తన చిన్ననాటి స్నేహితుడైన కమ్మగాని వెంకటేశ్వర్లు నెల రోజుల క్రితం ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టలాడుతూ క్షణికావేశంలో కత్తితో పొడుచుకొని మరణించడంతో ఆ కుటుంబం మరింత అఘాతంలోకి వెళ్ళింది. 200405 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు స్నేహితుని కుటుంబాన్ని ఆదుకోవడం కోసం 30 వేల రూపాయలను వారి కుటుంబంలో పిల్లల పేరా ఫిక్స్ డిపాజిట్ చేసి ఆ కుటుంబానికి సంబంధిత బాండ్ పేపర్ ను అందజేస్తూ చేదోడుగా నిలిచారు. అనంతరం వారు మాట్లాడుతూ మా బ్యాచ్ లో ఏ కుటుంబం కూడా అలా జరగకూడదని గతంలో జరిగిన కుటుంబాలలో కూడా ఆర్థిక సహాయం అంద చేస్తున్నామని ఇకనైనా తమ స్నేహితుల కుటుంబంలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకుందేందుకు తోటి క్లాస్మేట్స్ అందరూ ముందుకు రావాలని జీడి నరేందర్, ఎండి నసీరుద్దీన్, రాపాక అనిల్ తదితరులు పాల్గొని తన తోటి క్లాస్మేట్స్ కు విజ్ఞప్తి చేశారు.


Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341